క్లుప్తంగా

15 నుంచి దసరా ఉత్సవాలు


శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామి

పాలకొల్లు సెంట్రల్: పంచారామక్షేత్రం శ్రీ క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం నుంచి దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభం కానున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు తెలిపారు. అక్టోబర్ 15 నుంచి 23 వరకూ ఈ ఉత్సవాలు నిర్వహించనున్నామన్నారు. ఆదివారం ఉదయం 8:15 గంటలకు కలశ స్థాపన, రాత్రి బాలా త్రిపుర సుందరిదేవి అలంకరణతో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. సోమవారం గాయత్రిదేవి, మంగళవారం అన్నపూర్ణాదేవి, బుధవారం మహాలక్ష్మీదేవి, గురువారం మహా చండీదేవి, శుక్రవారం సరస్వతిదేవి, శనివారం లలితా త్రిపుర సుందరీ దేవి, ఆదివారం దుర్గాదేవి, సోమవారం ఉదయం మహిషాసురమర్దినిదేవి, సాయంత్రం రాజరాజేశ్వరిదేవి అలంకరణలో అమ్మవార్లు దర్శనమివ్వనున్నారు. అలాగే ప్రతీరోజు అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహిస్తారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని శ్రీనివాసరావు తెలిపారు.

ఆసుపత్రిలో మెడికల్ షాపు సీజ్

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు గురువారం తనిఖీలు చేశారు. స్థానిక జెట్టి ట్యాంక్ రోడ్డు పెద్దపోస్టాఫీసు వద్ద ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రిలో లైసెన్స్ లేకుండా మందులు విక్రయిస్తున్నట్లు గుర్తించామని ఏలూరు విజిలెన్స్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ జి.జీవని తెలిపారు. గురువారం లైసెన్స్ లేకుండా మందులు విక్రయిస్తున్నారని సమాచారం అందడంతో డాక్టర్ కె.సూర్య ప్రకాష్ నారాయణ వర్మ ఆసుపత్రిని తనిఖీ చేశామన్నారు. లైసెన్స్ లేకుండా 59 రకాల మందులు విక్రయిస్తున్నట్లు గుర్తించామన్నారు. మందులతో పాటు కొనుగోలు చేసిన 41 బిల్లులు సీజ్ చేసినట్లు తెలిపారు. వీటి విలువ సుమారు రూ. 1.50 లక్షలు ఉంటుందన్నారు. తణుకు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పి.మల్లికార్జున్, సిబ్బంది పాల్గొన్నారు.

రహదారుల నిర్మాణానికి శ్రీకారం


తామరాడలో సీసీ రహదారి నిర్మాణం

పెనుగొండ: తామరాడలో సీసీ రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రహదారుల నిర్మాణానికి ఎన్నో ఏళ్లుగా విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదంటూ గడపగడపకూ మన ప్రభుత్వంలో మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు దృష్టికి తీసుకువెళ్లడంతో సత్వరం రహదారుల నిర్మాణాలు చేపట్టాలంటూ అధికారులుకు ఆదేశాలు జారీ చేయడంతో సీసీ రహదారుల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. రహదారి నిర్మాణాన్ని గురువారం వైస్ ఎంపీపీ తోలేటి శ్రీను, సర్పంచ్ మాకినీడి కోట సత్యనారాయణ, ఏఎంసీ డైరక్టరు కుసుమే రాంబాబులు పర్యవేక్షించారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకుని రహదారి నిర్మాణానికి కృషి చేసిన మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

మందాలమ్మ ఆలయ అభివృద్ధికి విరాళం

పెనుగొండ: వడలి గ్రామ దేవత మందాలమ్మ ఆలయాభివృద్ధికి గ్రామానికి చెందిన వెలిచేటి నాగమణి రూ.15 లక్షల విరాళాన్ని అందించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం కుటుంబ సభ్యులు సమక్షంలో వెలిచేటి నాగమణి విరాళాన్ని అందించారని వివరించారు. ఆలయాభివృద్ధిలో భాగంగా భోజన శాల, వసతి గదుల నిర్మాణానికి విరాళాన్ని వినియోగించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

నరసాపురం రూరల్ ఎస్సైగా గుర్రయ్య

నరసాపురం రూరల్: నరసాపురం రూరల్ ఎస్సైగా గుర్రయ్య గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆయన మొగల్తూరు, ఆకివీడు, తణుకు రూరల్ పోలీస్ స్టేషన్లలో ఎస్సైగా విధులు నిర్వర్తించారు. గతంలో నరసాపురం రూరల్ స్టేషన్‌లో పనిచేసిన ఆయన మళ్లీ తిరిగి ఎస్సైగా బాధ్యతలు చేపట్టడంతో సిబ్బందితోపాటు స్థానికులు, ప్రజా ప్రతినిధులు, పలువురు నాయకులు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి సేవలందిస్తానని తెలిపారు.

నేడు కొత్తపేటలో జగనన్న ఆరోగ్య సురక్ష

పాలకొల్లు అర్బన్: మండలంలోని కొత్తపేట గ్రామ సచివాలయ ఆవరణలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సంగాని వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) పాల్గొంటారని వివరించారు.

ఉత్సాహంగా జగనన్న ఆరోగ్య సురక్ష

- గ్రామాల్లో వైద్య శిబిరాలకు తరలి వస్తున్న ప్రజలు
- వైద్య పరీక్షలు చేసి ఆరోగ్య సూచనలిస్తున్న వైద్యులు


మొగల్తూరు: పేరుపాలెం సౌత్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు


యలమంచిలి: గుంపర్రులో రోగులకు మందుల కిట్ బ్యాగులు అందిస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

నరసాపురం రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల ద్వారా పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని చామకూరిపాలెం సచివాలయం వద్ద గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకోసం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యూట్రీషన్ స్టాళ్లను ప్రసాదరాజు పరిశీలించి ఆయా పదార్థాలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి ఈ క్యాంపులద్వారా మహిళలకు తెలియజేయాలని సూచించారు. తొలుత రూ.6లక్షల మండల పరిషత్ నిధులతో అభివృద్ధి చేసిన ఎంపీయూపీ పాఠశాలను ఆయన సర్పంచ్ బొక్కా రామస్వామి, జెడ్పీటీసీ బొక్కా రాధాకృష్ణ తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, ఎంపీటీసీ సభ్యుడు మల్లుల సత్యనారాయణ, మైలాబత్తుల శ్రీను, చినమిల్లి చందు, గుంపుల రత్నరాజు, కడలి శ్రీను, తిరుమాని కృష్ణంరాజు, బొక్కా వెంకటేశ్వరరావు, బెల్లంకొండ చందు, బెల్లంకొండ ఏసు, కవురు రాంబాబు, బొక్క త్రివేణి, బి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మొగల్తూరులో..

మొగల్తూరు మండలంలోని పేరుపాలెంసౌత్ గ్రామ సచివాలయం వద్ద గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రసాదరాజు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదప్రజలు ఆరోగ్యం విషయంలో ఇబ్బందులు పడకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాబ్జి, వైస్ ఎంపీపీ కైల సుబ్బారావు, సర్పంచ్ తిరుమాని విజయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు సరాబందురాజు, కర్రి ఏసుబాబు, తన్నీడి గిరి, పోతుల రమేష్, కటికల సూర్యారావు, కొప్పాడ నాగరాజు, ఉంగరాల ఫణి, కొండేటి వెంకట్రావు పాల్గొన్నారు.

పెనుమంట్రలో..

పెనుమంట్ర: ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలన్నదే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని పెనుమంట్ర ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి అన్నారు. గురువారం వెలగలవారిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పెనుగొండ ఏఎంసీ చైర్ పర్సన్ వెలగల వెంకటరమణ ప్రారంభించారు. అనంతరం వివిధ విభాగాలను జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి, ఎంపీటీసీ సభ్యురాలు మాండ్రు శాంతకుమారి, ఎంపీడీవో పి పద్మజ, డాక్టర్ లావణ్యలు ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటి అధ్యక్షుడు తాడి రాజారెడ్డి, ఎస్సీసెల్ అధ్యక్షుడు మాండ్రు వెంకటేష్, యూత్ అధ్యక్షుడు పి సతీష్, మార్టేరు ఉపసర్పంచ్ కర్రి వేణుబాబు, వైద్య ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

గుమ్మలూరులో..

పోడూరు: రాష్ట్రంలో సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పరిపాలనలో కనీవినీ ఎరుగని రీతిలో ప్రజోపయోగకరమైన అనేక పథకాలను అమలు చేస్తూ పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నారని ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్ అన్నారు. గుమ్మలూరులో గురువారం సచివాలయం–2 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఎంపీపీ సుమంగళి సాగర్, సర్పంచ్ సోనియా రమేష్, ఆచంట ఏఎంసీ చైర్‌పర్సన్‌చిల్లే లావణ్య శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పిల్లి నాగన్న, జేసీఎస్ కన్వీనర్ పైడి ఏసుబాబు, ఎంపీటీసీ సభ్యుడు అంబటి సుధాకర్, ఇన్‌చార్జి డీఎల్‌పీఓ ఎం.బలరామరాజు, ఎంపీడీఓ డి.సుహాసిని, నేలపూడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలంతా ఆరోగ్యంగా జీవించాలి

పాలకొల్లు అర్బన్: ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలనే ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను వాడవాడలా నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు మండలం గవరపేట ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షా శిబిరాన్ని గురువారం పరిశీలించారు. కంటి పరీక్షలు, ఓపీ కౌంటర్, మందులు కౌంటర్, రోగులను అందుతున్న వైద్య సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అలాగే శిబిరం వద్ద ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్ మంగ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు ఏర్పాటు చేసిన పౌష్టికాహార శిబిరాన్ని పరిశీలించారు. శిబిరంలో 666 రోగులను పరీక్షించారు. ఇరువురుకి ఆరోగ్యశ్రీలో శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. 186 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 150 మందికి కళ్ల జోళ్లు అందించడానికి చర్యలు తీసుకున్నారు. 20 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. గ్రామ సర్పంచ్ పాలిమేర వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జెడ్పీటీసీ నడపన గోవిందరాజుల నాయుడు, టీటీడీ బోర్డు మెంబర్ మేకా శేషుబాబు, దెందులూరు పార్టీ పరిశీలకుడు యడ్ల తాతాజీ, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేటి సూర్యనారాయణ, వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు, పార్టీ మండల కన్వీనర్ ఎం మైఖేల్‌రాజు, సచివాలయ కన్వీనర్ పార్శి వెంకటరత్నం పాల్గొన్నారు.

పాలకొల్లు పట్టణంలో..

పట్టణంలోని బీఆర్ఎంవీ మునిసిపల్ హైస్కూల్‌లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షా ప్రత్యేక వైద్య శిబిరంలో అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డా. చంద్రశేఖర్, డా. భారతీరాణి, డా. ఆర్ జయదుర్గాదేవి, డా. కల్యాణ చక్రవర్తి 1095 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. అలాగే 223మందికి కంటి పరీక్షలు నిర్వ హించారు. వీరిలో 180 మందికి కళ్ల జోళ్లు అందించడానికి చర్యలు తీసుకున్నారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు చందక సత్తిబాబు, పట్టణ యూత్ అధ్యక్షుడు మానుకొండ శ్రీనుబాబు, వార్డు ఇన్‌చార్జ్‌లు శీలం సూరిబాబు, ధనాల శ్రీనివాసు పాల్గొన్నారు.

గుంపర్రులో..

యలమంచిలి: రాష్ట్ర ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యాన్ని కలగజేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. గుంపర్రు గ్రామంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో గోపి మాట్లాడుతూ పేదలకు కూడా కార్పొరేట్ తరహా వైద్యం ఉచితంగా అందజేయడమే ఈ కార్యక్రమ లక్ష్యం అన్నారు. శిబిరంలో డాక్టర్ వర్ధనపు సుభాష్‌చంద్ర స్వరూప్, డాక్టర్ చంద్రరేఖ, డాక్టర్ రామాంజనేయులు, డాక్టర్ భూషణ్‌కుమార్, డాక్టర్ జె నవకిరణ్‌లు రోగులను పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ కమిషన్ సభ్యులు చెల్లెం ఆనందప్రకాష్, దెందులూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకులు యడ్ల తాతాజీ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలువూరి కుమార దత్తాత్రేయవర్మ, ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి, పార్టీ మండల కన్వీనర్ పాతూరి బుచ్చిరాజు, సచివాలయ మండల కన్వీనర్ ఓదూరి భాస్కరరావు సర్పంచ్ తుంగా రమ్య, ఎంపీటీసీ కంబాల సత్యశ్రీ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వీరా ఉమాశంకర్, ఉపాధ్యక్షుడు పితాని శ్రీనివాస్, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ బొంతు వెంకట కర్ణారెడ్డి వైఎస్సార్ సీపీ నాయకులు ముప్పిడి కుమార్, గణపాబత్తుల ఏసుబాబు, పితాని కేశవరావు, జిడ్డు బదరి, అప్పన శ్రీను తదితరులు పాల్గొన్నారు.


నరసాపురం రూరల్: చామకూరిపాలెంలో రోగులను పరీక్షలు చేస్తున్న వైద్యులు


పెనుమంట్ర: వెలగలవారిపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్ పర్సన్ వెలగల వెంకటరమణ


పాలకొల్లు అర్బన్: గవరపేటలో వృద్ధురాలిని చేయి పట్టుకుని శిబిరం వద్దకు తీసుకువస్తున్న రెడ్‌క్రాస్ వలంటీర్

మహిళా పక్షపాతి సీఎం జగన్

చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు


గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఒకటో వార్డు శ్రీహరిపేటలో పర్యటిస్తున్న చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం: మహిళల అభ్యున్నతికోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతిగా పేరుతెచ్చుకున్నారని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. గురువారం ముదునూరి పట్టణంలోని 1వవార్డు శ్రీహరిపేటలో గడపగడపకుమన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వార్డులో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. భవిష్యత్‌లో ప్రజా సంక్షేమం కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం అమలు చేయబోతుందని చెప్పారు. అలాగే వార్డులో నెలకొన్న సమస్యలపై ఆరాతీశారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలు, విద్యార్థులు, రైతులు, కార్మికులు, వద్దులు, వితంతులు, అల్పాదాయం గల అగ్రవర్ణాల వారికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని చెప్పారు. వార్డులో డ్రైయినేజీ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అయితే వార్డులో ముదునూరి పర్యటనలో కట్లపాము కలకలం రేపింది. స్థానిక కమ్యూనిటీహాల్లో బల్లక్రింద ఉన్న కట్లపాము పైకిరావడంతో అక్కడున్న వైఎస్సార్ సీపీ నాయకులు, అధికారుల స్పందించారు. పామును స్థానికులు కొట్టి చంపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి వెంకటరమణ, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, స్థానిక వార్డు కౌన్సిలర్ సోమరాజు దుర్గాభవానీ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చాగంటి సత్యనారాయణ, నరసాపురం సొసైటీ అధ్యక్షుడు షేక్ బులిమస్తాన్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బర్రి శంకరం, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి వంగలపూడి ఏషయా, కౌన్సిలర్లు కావలి నాని, వైకేఎస్, మల్లాడి బుజ్జి, పతివాడ మార్కెండేయులు, కస్తూరి ఇందిరాదేవి, ద్వారా గంగాభవానీ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ప్రయాణికులకు అదనపు సౌకర్యాలు కల్పించాలి


డీఆర్ఎం నరేంద్ర ఆనందరావు పటేల్‌తో గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు అదనపు సౌకర్యాలు కల్పించాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) కోరారు. పాలకొల్లు రైల్వే స్టేషన్‌ను పరిశీలనకు వచ్చిన సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ డివిజన్ డీఆర్ఎం నరేంద్ర ఆనంద్‌రావు పటేల్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమాలతోనూ, శాలువాతో సత్కరించి పలు సమస్యలను గుడాల గోపి ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రైల్వే గూడ్స్ షెడ్డు రోడ్డును రైల్వే అధికారులు మూసేయడం వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు సుమారు 8 గ్రామాల ప్రజలకు ఈ రోడ్డు అనువుగా ఉంటుందన్నారు. అలాగే పట్టణంలో ట్రాఫిక్ సమస్య కొంత వరకు తీరుతుందని గోపి డీఆర్ఎం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్యపై ఆయన సానుకూలంగా స్పందించారు. త్వరలోనే రోడ్డును తెరిపించి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రైల్వే డీఆర్‌యూసీసీ మెంబర్ జక్కంపూడి కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, పార్టీ నాయకులు ఆనందరెడ్డి, మానుకొండ శ్రీనుబాబు, ధనాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేత్ర సంరక్షణపై అవగాహన అవసరం


అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

పెనుమంట్ర: పిల్లలకు చిన్నవయస్సు నుంచే నేత్ర సంరక్షణ అవసరమని పెనుమంట్రకు చెందిన ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్యశాలకు చెందిన విజన్ టెక్నీషియన్ ఏలేటి సంజయ్ అన్నారు. జాతీయ దృష్టి దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం బ్రాహ్మణచెర్వులోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ కంటిచూపు మనిషికి చాలా అవసరమని, అదిలేకపోతే మనిషి అంధకారంలో కుంగిపోతాడని కంటి సంరక్షణ పట్ల ప్రతీ ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో విజన్ సెంటర్ ఫీల్డ్ వర్కర్ ఈతకోట విజయ, సంస్థ సభ్యులు అనురాధ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం సూర్యచంద్రకుమారి, కూసంపూడి సుబ్బరాజు, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

సొంతింటి కల నెరవేరిన వేళ


బ్రాహ్మణచెర్వు రాజన్న కాలనీలో ఆహ్లాదకర వాతావరణంలో అధునాతన గృహసముదాయం


బ్రాహ్మణచెర్వు రాజన్న కాలనీలో నిర్మించిన గృహాలు, సిమెంట్ రోడ్లు

- రాజన్న బాటకు నేడు జగనన్న బాసట
- మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు కృషితో కాలనీల అభివృద్ధి

పెనుమంట్ర: స్థానిక గ్రామ పంచాయతీ పరిధిలోని బ్రాహ్మణచెరువు గ్రామంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన వ్యవసాయ కూలీలు 30 ఏళ్ల తరువాత సొంతింటికల నెరవేరబోతుంది. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న రాజన్న కాలనీలో 186 మంది లబ్ధిదారులకు ఇళ్లపట్టాలు అందజేసి గృహనిర్మాణం ప్రారంభించగా ఇప్పటికే 120 మంది లబ్ధిదారులు గృహనిర్మాణాలు పూర్తిచేసుకోగా, మరో 66 మందికి త్వరలో గృహ నిర్మాణం పూర్తి చేయనున్నారు. దివంగత నేత రాజశేఖరరెడ్డి ప్రభుత్వ హయాంలో అప్పటి అత్తిలి ఎమ్మెల్యేగా ఉన్న మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు పెనుమంట్ర పరిధిలోని బ్రాహ్మణచెరువు, వెలంపేట, రాజీవ్‌కాలనీ, పెదపేట ఎస్సీ ఏరియాల్లో 2008లో 17 ఎకరాలు భూసేకరణ చేశారు. ఈ భూములో 646 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు కేటాయించి అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేతులు మీదుగా లబ్ధిదారులకు పట్టాలు అందజేయడమే కాకుండా గృహనిర్మాణాలు కూడా ఆయన చేతులు మీదుగా శంకుస్థాపన చేశారు. అప్పట్లో భూ సేకరణకు రూ. 1.27 కోట్లు ఖర్చు చేయగా పూడికకు రూ. 77 లక్షలు, గృహనిర్మాణానికి రూ. 2.54 కోట్లు కేటాయించారు. తదుపరి అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన జరగడంతో పెనుమంట్ర మండలం ఆచంట నియోజకవర్గంలో కలిసింది. అప్పట్లో ఆచంట నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పితాని సత్యనారాయణ గెలుపొంది రాజశేఖరరెడ్డి ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారు. అయితే రాజశేఖరరెడ్డి మరణం పెనుమంట్ర అభివృద్ధికి ఆటంకం ఏర్పడటమే కాకుండా తదుపరి వచ్చిన ప్రభుత్వం రాజశేఖరరెడ్డి హయాం ఇచ్చిన పట్టాలను రద్దు చేసి, లబ్ధిదారులను తారుమారు చేయడంతో వివాదాస్పదంగా మారింది. పట్టాలు పంపిణీ, గృహ నిర్మాణం కూడా ఆటంకం ఏర్పడమే కాకుండా రాజశేఖరరెడ్డి ఇచ్చిన పట్టా భూములలో గత ప్రభుత్వాలు ఎలాంటి అభివృద్ధిని చేపట్టలేదు.

నెరవేరిన కల

జగనన్న ప్రభుత్వం వచ్చిన తరువాత ఆచంట ఎమ్మెల్యేగా చెరుకువాడ శ్రీరంగనాథరాజు గెలుపొందడంతో ఆయన పెనుమంట్ర గ్రామాభివృద్ధితో పాటు కొత్తకాలనీల అభివృద్ధి, గృహనిర్మాణాల కోసం ప్రత్యేకించి జగనన్న కాలనీల కింద మరో 8 ఎకరాలు భూసేకరణ చేసి రాజన్న, జగనన్న కాలనీలలో సుమారు 500 మంది లబ్ధిదారులకు, 700 పైగా కొత్తగా ఇళ్ల పట్టాలు అందజేశారు. అందులో 480 మందికి గృహాలు మంజూరు చేసి, గృహ నిర్మాణాలు కూడా ప్రారంభించారు. తొలి విడతగా 186 మందికి పట్టాలు ఇచ్చిన రాజన్న కాలనీలో 120 గృహాలు నిర్మాణ పనులు పూర్తి చేశారు. మరో 66 గృహాలు నిర్మించాల్సి ఉంది. రాజన్న కాలనీలో గృహ నిర్మాణం చేపట్టడమే కాకుండా విద్యుత్, నీటి సరఫరా సదుపాయాలు కల్పించడమే కాకుండా రూ. 25 లక్షలతో ఈ కాలనీలలో ఆరు రోడ్లను గ్రావెల్ రోడ్లుగా నిర్మించారు. అనంతరం రెండు రోడ్లను రూ. 20 లక్షలతో సిమెంట్ రోడ్లుగా నిర్మాణం పూర్తి చేశారు. మరో 2 రోడ్లను సిమెంట్ రోడ్లుగా నిర్మించేందుకు ఇటీవల రూ. 20 లక్షలు మండల పరిషత్ నిధులు కూడా కేటాయించారు. దీంతో రాజన్న కాలనీలో ప్రధానరోడ్లు సిమెంట్ రోడ్లుగా మారి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆధునిక వసతులతో గృహ నిర్మాణాలు పూర్తిచేసుకున్నారు. ఈ కాలనీ మార్టేరు–అత్తిలి మెయిన్‌రోడ్డు పక్కనే ఉంది. ఈ కొత్తకాలనీకి రాజన్న రంగరాజు నగర్‌గా నామకరణం చేయాలని శంకుస్థాపన స్థలంలో రాజశేఖరరెడ్డి విగ్రహం ఏర్పాటు అనుమతి ఇవ్వాలని గ్రామస్తులు గ్రామ పంచాయతీని కోరుతున్నారు.

గత ప్రభుత్వంలో స్థలాలను అమ్ముకున్నారు



నేను అత్తిలి ఎమ్మెల్యేగా ఉండగా భూసేకరణ చేసి రాజశేఖరరెడ్డి చేతుల మీదుగా 686 పట్టాలు ఇస్తే, తదుపరి వచ్చిన ప్రభుత్వ నేతలు వాటిని రద్దు చేసి, లబ్ధిదారులను తారుమారు చేసి అమ్ముకున్నారు. జగనన్న ప్రభుత్వం వచ్చాక ఈ కాలనీని అభివృద్ధి చేసే అవకాశం కలిగింది.

– చెరుకువాడ శ్రీరంగనాథరాజు, ఎమ్మెల్యే, ఆచంట

జగనన్న ప్రభుత్వంలో కష్టాలు తీరాయి



జగనన్న రాకతో రంగనాథరాజు కృషితో మా గ్రామంలో ఇళ్ల స్థల పట్టాలు గృహనిర్మాణ సమస్యలు ఏళ్ల తరువాత పరిష్కారమయ్యాయి. జగనన్న దయతోమా గ్రామంలో అనేక మంది పేదలకు సొంతింటికల నెరవేరింది.

– బొంతు ఆదిలక్ష్మి, గృహిణి